# ద్రవ్య, కోశ విధానాలు

1. ద్రవ్య సప్లయ్ నియంత్రణకు ఆర్‌బీఐ అవలంబించే విధానం? **జ: ద్రవ్య విధానం**

2. ద్రవ్యోల్బణ నియంత్రణకు రిజర్వ్‌బ్యాంక్ అవలంబించే ద్రవ్య విధానం?

**జ:కఠిన ద్రవ్యవిధానం లేదా ప్రియమైన ద్రవ్య విధానం**

3. 2011-12లో $M_3$ వృద్ధి ఏ మేర ఉండొచ్చని అంచనా? **జ: 16 శాతం**

4. రిజర్వ్‌బ్యాంక్ ప్లాస్టిక్ నోట్ల జారీలో భాగంగా మొదట ఏ నోటును జారీ చేస్తుంది? **జ: ₹ 10**

5. సంతకంతో కూడుకున్న డెబిట్ కార్డ్ పథకాన్ని మొదట ప్రవేశపెట్టిన వాణిజ్య బ్యాంక్? **జ: పంజాబ్ నేషనల్ బ్యాంక్**

6. రిజర్వ్ బ్యాంక్ పాటించిన ప్లాటినం జూబ్లీ సంవత్సరం? **జ: 2009-10**

7. నిరుద్యోగం, తిరోగమన స్థితిని నివారించడానికి కేంద్రబ్యాంకు ఎటువంటి ద్రవ్యవిధానం అవలంభిస్తుంది?

**జ:విస్తరణ ద్రవ్య విధానం**

8. అసంఘటిత రంగానికి రుణ నియం త్రణకు అవసరమైన సూచనల కోసం ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ అధ్యక్షుడు?

**జ: ఎస్.సి.గుప్త**

9. రిజర్వ్‌బ్యాంకు 'బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకాన్ని' ఎప్పుడు ప్రవేశపెట్టింది?

**జ:జూన్ 14, 1995**

10. IMF నుంచి రిజర్వ్‌బ్యాంకు కొనుగోలు చేసిన బంగారం? **జ: 200 టన్నులు**

11. సర్వీస్ ఏరియా పథకాన్ని ఎప్పటి నుంచి ప్రారంభించారు? **జ: ఏప్రిల్ 1, 1989**

12. మార్చి 2010 నాటికి స్వయం సహాయక బృందాల మొత్తం పొదుపులో వాణిజ్య బ్యాంకుల వాటా? **జ: 58 శాతం**

13. రిజర్వ్‌బ్యాంకు వాణిజ్య బ్యాంకుల వద్ద తీసుకునే స్వల్పకాల రుణాలపై వడ్డీ రేటు?

**జ:రివర్స్ రెపో రేటు**

14. ద్రవ్యోల్బణ కాలంలో ఆర్‌బీఐ రివర్స్ రెపో రేటును? **జ: పెంచుతుంది**

15. దేశంలో బహిరంగ మార్కెట్ చర్యలు నిర్వహించేది? **జ: రిజర్వ్‌బ్యాంకు**

16. నగదు- నిల్వల నిష్పత్తి ప్రవేశపెట్టిన సంవత్సరం? **జ: 1956**

17. చట్టబద్ధమైన ద్రవ్యత్వరాశి (ఎస్.ఎల్. ఆర్)ని ఎప్పుడు ప్రవేశ పెట్టారు?

**జ:1962**

18. వాణిజ్యబ్యాంకుల నుంచి కేంద్ర బ్యాంకుకు నగదు బదిలీలు పెరగాలంటే కేంద్ర బ్యాంకు దేన్ని

పెంచుతుంది?

**జ:రివర్స్ రెపో రేటు**

19. ప్రతి ద్రవ్యోల్బణ కాలంలో రిజర్వ్‌బ్యాంకు ప్రభుత్వ సెక్యూరిటీలను ఎవరి నుంచి కొనుగోలు చేస్తుంది?

**జ:ప్రజలు, బ్యాంకులు**

20. హైదరాబాద్‌లో సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ:1982**

21. దేశంలో నాణేలు ముద్రించే ప్రదేశాలు?

**జ:ముంబై, కోల్‌కతా,హైదరాబాద్, నోయిడా**

22. రిజర్వ్ బ్యాంకులో ఫైనాన్షియల్ మార్కెట్ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: జులై 6, 2005**

23. ఇండియన్ కాయినేజ్ యాక్ట్? **జ: 1906**

24. చిన్న నాణేల (అఫెన్సెస్) యాక్ట్?

**జ:1971**

25. భారత్‌లో ద్రవ్యమార్కెట్‌ను ఏ విధంగా వర్గీకరించవచ్చు?

**జ:సంఘటిత, అసంఘటిత రంగాలు**

26. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులిచ్చే మొత్తం పరపతిలో ప్రాధాన్యతా రంగ పరపతి వాటా ఎంత ఉండాలని కేంద్ర బ్యాంకు నిర్దేశించింది?

**జ:40 శాతం**

27. విదేశీ శాఖలున్న భారత బ్యాంకులు, భారత్‌లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న విదేశీ బ్యాంకులు బేసెల్-2 నియమావళిని ఎప్పటి నుంచి పాటిస్తున్నాయి?

**జ:మార్చి 31, 2008**

28. 2010-11 లో మొత్తం ప్రణాళికా వ్యయంలో సాంఘిక రంగం పై వ్యయం?

**జ:37 శాతం**

29. లోటు ద్రవ్య విధానాన్ని అవలంభించేది?

**జ:రిజర్వ్ బ్యాంకు**

30. పరపతి నియంత్రణలో భాగమైన పరపతి రేషనింగ్ అనేది?

**జ:గుణాత్మక లేదా విచక్షణాత్మక పరపతి సాధనం**

31. ఎస్‌బీఐ అనుబంధ సంస్థగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండోర్ ఎప్పటి నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తోంది? **జ: 1960**

32. స్థానిక ప్రాంతీయ బ్యాంకులు మినహా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ఇతర వాణిజ్య బ్యాంకులు

బేసెల్-2 నియామళిని ఎప్పటి నుంచి అమలు చేస్తున్నాయి?

**జ:మార్చి 31, 2009**

33. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రిజర్వ్‌బ్యాంక్ వాటా 59.73 శాతాన్ని ఎవరు కొనుగోలు చేశారు?
**జ: కేంద్రప్రభుత్వం**

34. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సవరణ) బిల్లును లోక్‌సభ ఎప్పుడు ఆమోదించింది? **జ: 2010, ఆగస్ట్ 2**

35. బ్యాంక్ రేటు కంటే బహిరంగ మార్కెట్ చర్యలు సమర్థవంతంగా పనిచేయడానికి కారణం?

**జ:నగదు ప్రత్యక్ష బదిలీ బహిరంగ మార్కెట్లో సాధ్యమవుతున్నందున**

36. మార్జిన్ అవసరాల్లో భాగంగా మాంద్య, తిరోగమన కాలంలో కేంద్ర బ్యాంక్ మార్జిన్‌లను? **జ: తగ్గిస్తుంది**

37. జూన్ 2011 నాటికి రెపోరేటు?

**జ:7.5 శాతం**

38. జూన్ 2011 నాటికి రివర్స్ రెపో రేటు?

**జ:6.5 శాతం**

39. జూన్ 2011 నాటికి మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు? **జ: 8.5 శాతం**

40. ఇండియా మిలీనియం డిపాజిట్ పథకాన్ని ప్రారంభించింది?

**జ:స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా**

41. సంప్రదాయకంగా కోశ విధానాన్ని ఏమని భావించేవారు?

**జ:రాబడి, వ్యయ విధానం**

42. తిరోగమన కాలంలో అవలంభించే కోశ విధానం? **జ: విస్తరణ కోశ విధానం**

43. కోశ విధాన సాధనాలు?

**జ:ప్రభుత్వ రాబడి, ప్రభుత్వ వ్యయం, రుణం, లోటు బడ్జెట్**

44. పెరుగుతున్న ప్రభుత్వ విధుల కారణంగా ప్రభుత్వ వ్యయం పెరగాలని చెప్పింది?

**జ:వాగ్నర్**

45. 2010-11లో సవరించిన అంచనాల ప్రకారం ద్రవ్యలోటు జీడీపీలో? **జ: 5.1 శాతం**

46. 2011-12 బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు జీడీపీలో? **జ: 4.6 శాతం**

47. ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వం ఎటువంటి బడ్జెట్ ప్రతిపాదించాలి?

**జ:మిగులు బడ్జెట్**

48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీని సిఫార్సు చేసేది?

**జ:ఆర్థిక సంఘం**

49. ప్రభుత్వ స్వదేశీ రుణంలో ఎక్కువగా ఉండేది? **జ: మార్కెట్ రుణం**

50. ప్రభుత్వ అదనపు రాబడి కోసం వ్యయ, సంపద పన్నులను సూచించిన కమిటీ?

**జ:కాల్డర్ కమిటీ**

51. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కోశ విధాన లక్ష్యం?

**జ:ఆర్థికాభివృద్ధి సాధించటం**

52. భారత్‌కు చెందిన వృత్తి నిపుణులు శాశ్వత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లేటప్పుడు వారిపై విధించే పన్ను?

**జ:ఎగ్జిట్ టాక్స్**

53. సేవలపై పన్నును సూచించింది?

**జ:రాజా చెల్లయ్య**

54. కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌ను ఎలా అధిగమిస్తుంది?

**జ:రిజర్వ్‌బ్యాంక్ నుంచి రుణాలను సమీకరించడం ద్వారా**

55. ఎక్సైజ్ సుంకాన్ని భారత్‌లో ప్రవేశపెట్టిన సంవత్సరం? **జ: 1894**

56. 13వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు?

**జ:విజయ్ కేల్కర్**

57. 13వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు కేంద్రప్రభుత్వ మొత్తం పన్నుల రాబడిలో రాష్ట్రాల వాటా?

**జ:32 శాతం**

58. 2010-11లో సవరించిన అంచనాల ప్రకారం ప్రాథమిక లోటు జీడీపీలో?

**జ:2.0 శాతం**

59. 2011-12 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు జీడీపీలో?

**జ:3.4 శాతం**

60. ఆర్థిక సంఘాన్ని నియమించేది?

**జ:రాష్ట్రపతి**

61. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రభుత్వం తన కోశ విధానంలో భాగంగా ఆదాయ అసమానతలు నివారించడానికి ధనికులపై ఏ పన్నులను ఎక్కువగా విధిస్తుంది?

**జ:ప్రత్యక్ష పన్నులు**

62. 13వ ఆర్థిక సంఘం ప్రకారం రాష్ట్రాల మధ్య వనరుల పంపిణీలో ఏ రాష్ట్రానికి వాటా ఎక్కువగా లభిస్తుంది?

**జ:ఉత్తర ప్రదేశ్**

63. ముఖర్జీ ఫార్ములా దేనికి సంబంధించింది?

**జ:కేంద్రం నుంచి రాష్ట్రాలకు లభించే వనరుల్లో వాటా నిర్ణయం**

64. మొదటి ఆర్థిక సంఘం అధ్యక్షుడు?

**జ:కె.సి.నియోగి**

65. ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి ప్రభుత్వం తన కోశ విధానంలో భాగంగా ప్రభుత్వ వ్యయాన్ని?

**జ:తగ్గించుకుంటుంది.**

66. స్వచ్ఛంద ఆదాయ వెల్లడి పథకంతో దేనిని నివారించవచ్చు? **జ: నల్లధనం**

67. ఆదాయపు పన్ను చట్టం ప్రవేశపెట్టిన సంవత్సరం?

**జ:1961**

68. సెప్టెంబర్ 2010 నాటికి భారత ప్రభుత్వ విదేశీ రుణం?

**జ:295.8 బిలియన్ డాలర్లు**

## 2008 గ్రూప్-2 లో అడిగిన ప్రశ్నలు

1. 12వ ఆర్థిక సంఘం ముఖ్య అధికారి?

**జ:రంగరాజన్**

2. ఏ బడ్జెట్‌లో రాబడి, రుణం సమానం?

**జ:సమతల బడ్జెట్**

3. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి వసూళ్లలో పెద్ద మూలాధారం?

**జ:మార్కెట్ రుణాలు**

4. ద్రవ్యం సృష్టించే ఏజెన్సీ కానిది?

**జ: కేంద్ర బ్యాంకు**

5. ఆదాయం వ్యయానికి సంబంధించిన ప్రభుత్వ విధానాన్ని ఏమని పిలుస్తారు?

**జ:కోశ విధానం.**

SAKSHI